## ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధతి సభలో వక్తలు



4


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 10 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ప్రజలకు సేవలందిస్తూ..
# ప్రభుత్వానికి పేరు తేవాలి

- భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి
- రెవెన్యూ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో మంత్రిని కలిసిన సంఘాల నేతలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతిని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్టు



### మార్కెట్ ఉద్యోగులను కంటికి రెప్పలా
## కాపాడుకుంటాం

- టీజీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి
- ఖమ్మం భద్రాద్రి జిల్లాల మార్కెట్ కమిటీల పెన్షనర్ల సంఘం ఆత్మీయ సమ్మేళనం సక్సెస్
- పలువురు విశ్రాంత మార్కెట్ ఉద్యోగులకు ఘన సన్మానం

5



## ఘనంగా వసతి గృహ వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి

3





## ఘనమైన జీవిత చరిత్ర చావా సినిమా...

- దేవకి వాసుదేవ రావు

2

## మహిళలు మహారాణులు మహిళ శ్రీ శక్తి అవార్డ్స్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో వైరా రోడ్‌లో గల పసుమర్తి ఫంక్షన్‌హాల్‌లో ఖమ్మం పౌర సమితి , మహాత్మా గాంధీ ఫౌండేషన్ , పులిపాటి నగర్ వాసవి క్లబ్, పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా 18 మంది మహిళా మనులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంపన్నుడు , పౌర సమితి  అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవ త్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడా రు. ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని , విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో... పనిచేస్తున్న  మహిళలును సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి  ముందు ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమం లో పౌరసమితి షేక్ ఖాసీమ్ , వరప్రసాద్ , బొగ్గవరపు సతీష్ , పసుమర్తి శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్రలి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ ,కొల్లూరు కృష్ణమూర్తి , పద్మజరెడ్డి , శ్రీ కళ రెడ్డి , గుమ్మడవెల్లి శ్రీనివాస్ , పలువురు ప్రముఖులు , మరియు పులిపాటి పారా , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు తండ్రికి పరామర్శ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సూర్య ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో సత్తుపల్లి హెచ్ఎంటీవీ రిపోర్టర్ జి రాజేష్ రెడ్డి తండ్రిగారైన సుధాకర్ రెడ్డికి ఆపరేషన్ జరగ్గా వారిని  సీనియర్  జర్నలిస్ట్ లు పరామర్శించడం జరిగింది..సూర్య హాస్పిటల్ సీనియర్ డాక్టర్ మహేందర్ కుమార్ తో సుధాకర్ రెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకోవడం జరిగింది.. ఈ పరామర్శలో జర్నలిస్ట్ నాయకులు సయ్యద్ ఖదీర్, వేగినాటి మాధవ్ రావు, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మానుకొండ రవికిరణ్, కొమెర వెంకటేశ్వర్లు, షేక్ సుభాన్ , ఉపేందర్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో భారత్ గెలుపు

- **ఎంపీ వద్దిరాజు హర్షం**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం నదత**



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మన దేశం న్యూజీలాండ్ పై ఘన విజయం సాధించడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు.దుబాయ్ లో జరిగిన ఈ ట్రోఫీలో మొదటి నుంచి విశేష ప్రతిభ కనబర్చిన కెప్టెన్ రోహిత్ శర్మ,ఆయన టీంకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే,ఇక ముందు కూడా టీం స్పిరిట్ ప్రదర్శించి మరిన్ని విజయాలు సాధించాలని,భారత్ గౌరవ ప్రతిష్ఠలు మరింత పెంచాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# ప్రజలకు సేవలందిస్తూ.. ప్రభుత్వానికి పేరు తేవాలి

(మొదటి పేజీ తరువాయి..)



చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు కొత్తగా 10,954 జీపీఓ, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు కలువడం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం,  సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షుడు రాంబాబు, కృష్ణ చైతన్య, పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సంఘాల నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సంఘాల నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టుగా చెప్పారు. ఉద్యోగుల వేతనాలను నెల మొదటి వారంలోనే ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ శాఖలను బలోపేతం కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి  ప్రభుత్వం కొత్తగా పోస్టుల మంజూరు చేసిందన్నారు.  గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు,  33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్  ఆమోదం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవేందర్, పూర్వ వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనమైన జీవిత చరిత్ర చావా సినిమా...

- **దేవకి వాసుదేవ రావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం పట్టణంలో ఆదివారం వినోద థియేటర్ లో శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చావ సినిమాను ఫ్రీ షో ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ ప్రజలందరూ ముఖ్యంగా యువత చావా సినిమాను కచ్చితంగా చూడాల్సిందిగా కోరారు . చావా సినిమా ద్వారా నాటి నిజమైన ఘనమైన చరిత్రను ప్రజల ముందుకు తీసుకు వచ్చినటువంటి చావా సినిమా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాడు హిందువుల పైన దాడులను చూసి నాటి మొగల్ రాజులను ఎదిరించి నిలిచిన గెరిల్లా యోధుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజు అని కొనియాడారు . వారు చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని చిన్ననాటి నుండే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. శివాజీ మరణ అనంతరం తండ్రికి తగ్గ తనయుడిగా శత్రువుల గుండెల్లో అగ్గి రగిలించిన శంభాజీ మహారాజ్ . వారి చరిత్ర నేటి యువత ప్రతి ఒక్కరూ చూసి... దేశం కోసం ధర్మం కోసం వారు ఎంతటి త్యాగాని కైనా కూడా వెనకాడని వారి ధైర్య సాహసాలను చూడడమే కాదు... వారు ఆలోచించినట్టుగా దేశం కోసం ధర్మం కోసం మనం ఎందుకు ఆలోచించకూడదు అని ప్రశ్న ప్రతి ఒక్కరు వేసుకోవాలని అన్నారు . చత్రపతి శంభాజీ మహారాజ్ ని మొగలులు చిత్రహింసలకు గురి



చేసినప్పటికీ కూడా వారికి ఏ మాత్రం తలగకుండా నిలిచిన గొప్ప యోధుడు శంభాజీ మహారాజ్... శత్రువులే ఆశ్చర్యపడే విధంగా పుడితే శంబాజీ మహారాజ్ లాంటి ఒక్క కొడుకు పుట్టాలి అనే విధంగా నిలిచారు.నేడు హిందూ సంస్కృతి , సాంప్రదాయాల పైన ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు . ఇప్పటికైనా ఓ భారతదేశ యువత రమా.. ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ , శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజు ల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమా లు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , హిందూ సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు , ప్రభుత్వ అధికారులు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసతి గృహ వార్షికోత్సవం

- **ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయం "హాస్టల్ డే" కార్యక్రమము, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ హాజరైనారు. ఈ సందర్భంగా




ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటల మధ్య హాస్టల్ వార్షికోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ, మంచి పౌరులుగా ఎదగాలని, అన్ని అంశాలలో ప్రావీణ్యం సంపాదించాలని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసించాలని, ప్రభుత్వం అందించే సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, మీకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని హాస్టల్లో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ కూడా ప్రతి సంవత్సరం చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు, ప్రత్యేకంగా ప్రభుత్వం నుంచి ఏవైతే ఉచిత వస్తువులు వస్తున్నాయో వాటన్నిటిని అందరికీ తెలిసే విధంగా స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శించడం అనేది చాలా బాగుంది, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుంది. అదేవిధంగా వసతిగృహాలలో విద్యార్థులకు అన్ని వసతులుసమకూరుస్తున్నామని, మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై, ఆర్థిక ఇబ్బందులు ఉండే విద్యార్థులకు వారి చదువులకయ్యే ఖర్చులు కొంత బరిస్తానని, విద్యార్థులు మంచిగా చదువుకోవాలని చెప్పారు. టీఎస్ కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమానికి రావటం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు కొరకు మంచిగా చదవాలని ఆకాంక్షించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ త్వరలోనే పబ్లిక్ పరీక్షలు వస్తున్నందున విద్యార్థులు ఎలాంటి భయాలకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఉపాధ్యాయులు మన భవిష్యత్తు కొరకు నిరంతరం కష్టపడుతూ మనల్ని ఉన్నత విద్యావంతులుగా చేయుటకు కృషి చేస్తున్నారు కావున గురువులను గౌరవించాలి పెద్దలను గౌరవించాలి అని చెప్పారు. హాస్టల్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వం నుంచి అందిస్తున్న ఉచిత వస్తువుల స్టాల్ అందరినీ ఆకర్షించింది. అనంతరం కాంప్లెక్స్ హాస్టల్



విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ నాయకులు గంగవరపు బాలకృష్ణ, జయపాల్, ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, పెద్దినేని రాధాకృష్ణ, భూస చంద్రశేఖర్, కోణార్ హరికృష్ణ, వీరాంజనేయులు, అస్లాం, ఎన్ .విజయ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటరమణ,ఇంచార్జ్ ఎ ఎస్ డబ్ల్యూ ఓ, అబ్దుల్ రావూఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, ఎస్.వెంకట్ రెడ్డి, జి.వరలక్ష్మి, వై.మల్లారెడ్డి, ఎం.విజయలక్ష్మి మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# మల్బరీ సాగుతో అధిక లాభాలు



**ఎర్రుపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

మల్బరీ సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొంది రైతులను రాజుగా చేయడంలో పట్టు పరిశ్రమ ముందుంటుందని ఖమ్మం పట్టు పరిశ్రమ డిడి ముత్యాలు తెలిపారు. పట్టు రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా నార్కట్పల్లి మండలం, బందలపాడు గ్రామంలోని 10 సంవత్సరాల మల్బరీ తోటలను అలాగే రీలింగ్ యూనిట్లను ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల నుండి 25 మంది పట్టు రైతులు పరిశీలించారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా జిల్లా రైతులకు మల్బరీ సాగు ద్వారా మంచి లాభాలు గడించవచ్చునని గ్రహించడం జరిగింది. ఈ యాత్రలో సాయ పట్టు పరిశ్రమ అధికారి కామేశ్వరరావు, దేవరాజు మరియు రైతులు పాల్గొన్నారు.



## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజయం

- **మాజీ ఎంపీ నామ హర్షం**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



దుబాయ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నామ భారత్ క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు. ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు. "ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రతి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో విజయాన్ని సాధించడం విశేషమన్నారు. కఠిన సాధన, మళ్లీ మళ్లీ విజయాలను సాధించే ఆత్మవిశ్వాసం జట్టులో స్పష్టంగా కనిపించడంతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వం, ఆటగాళ్ల సమిష్టి కృషి, సమర్థమైన ప్రణాళికలతో భారత క్రికెట్ జట్టు అగ్రస్థాయిలో నిలిచిందన్నారు. ఈ గెలుపు భారత క్రికెట్‌కు గర్వకారణం," అని నామ అభిప్రాయపడ్డారు. ఆటగాళ్ల స్ఫూర్తిదాయకమైన ఆటతీరుతో ఈ విజయ యాత్ర కొనసాగాలని, భవిష్యత్‌లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు.

## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు వీ.ప్రకాష్, సీ.విఠల్, రౌతు కనకయ్య, మరికల్ పోత సుధీర్ కుమార్, ఆకుల రజిత్ కుమార్, గార్లపాటి వెంకటేశ్వర్లు,ఎర్రా నాగేంద్రబాబు తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు కార్తీక్ రాజ్ -సంధ్యలను ఆశీర్వదించారు.ప్రముఖ న్యాయవాది లవంగాల అనిల్ కుమార్-రజిత దంపతుల పెద్ద కుమారుడు కార్తీక్ రాజ్ పెళ్లి అయ్యగారి నర్సింహారెడ్డి-మంగా దంపతుల కూతురు సంధ్యతో ఆదివారం హైదరాబాద్ కొంపెల్లిలోని సిద్ధ్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు ప్రకాష్, విఠల్, కనకయ్య, సుధీర్,రజిత్, చక్రపాణి, వెంకటేశ్వర్లు, దుర్గం రవీందర్, నాగేంద్రబాబు, రమేష్, మహంతి వెంకటేశ్వర్లు, తేళ్ల మురళీధర్ తదితరులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి నూతన వధూవరులు కార్తీక్ రాజ్-సంధ్యలకు ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.


## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరుతో కలిసి విలేకరుల సమావేశం





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ రవిచంద్రతో పాటు ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు వెంకటేష్, గోపాల్, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కరీంనగర్ జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్ లు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు విష్ణుప్రియ-అఖిల్ కుమార్ రెడ్డి లను ఆశీర్వదించారు. రెండ్ల రవీందర్ కుమార్-పద్మ దంపతుల ఏకైక కుమార్తె విష్ణుప్రియ పెళ్లి కనుకుల రామలింగారెడ్డి-నిర్మల దంపతుల ఏకైక కుమారుడు అఖిల్ కుమార్ రెడ్డితో ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ చిలుకానగర్ బొమ్మక్ గంగయ్య కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై ఆర్వీ మహేందర్, ఉప్పు సత్య నారాయణలతో కలిసి నూతన వధూవరులు విష్ణుప్రియ - అఖిల్ కుమార్ రెడ్డిలకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి తన ఆశీస్సులు అందజేశారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

- **సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధతి సభలో వక్తలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



దేశంలో ప్రజల్ని మనవు మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు



పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు. రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం



నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్యలు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా, గోకినపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ, నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు. సభ ప్రారంభానికి ముందు వందలాది మంది పార్టీ కార్యకర్తలు. పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదిగా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబిక్కులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు, సివైపుల్లయ్య జి రామయ్య, మనోహర్ రాజు, కల్పన, ఆవుల అశోక్, బందెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ, వెంకటేష్, రాకేష్, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్, కెరటం న్యూస్**

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య మనువడు క్రితిక్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం రాత్రి హైదరాబాద్ బేగంపేటలో ఘనంగా జరిగాయి. దేవయ్య కుమారుడు కృష్ణ-కల్పితల కుమారుడు క్రితిక్ పుట్టినరోజు సందర్భంగా బేగంపేట ప్యాలెస్ ఫంక్షన్ ప్లాజాలో జరిగిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హాజరై అక్షింతలు వేసి చిన్నారిని దీవించారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న



వద్దిరాజు కిషన్, అల్లుళ్లు డాక్టర్ జే.ఏన్.వెంకట్,బోరిగం విజయ్, సన్నిహితులు సర్థార్ పుటం పురుషోత్తమ రావు,సీ.విఠల్,రౌతు కనకయ్య, బొంతు రాంమోహన్,ఆకుల రజిత్ కుమార్,చందు జనార్థన్,కొత్త లక్ష్మణ్, ఎడ్ల రవి, శ్రీస్వామి సుగుణానంద గాయత్రి, వాసాల వెంకటేశ్వర్లు తదితరులు అక్షింతలు వేసి క్రితిక్ ను ఆశీర్వదించారు.చిన్నారి తాత దేవయ్య, తల్లిదండ్రులు కృష్ణ-కల్పిత, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మార్కెట్ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- టీజీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి
- ఖమ్మం భద్రాద్రి జిల్లాల మార్కెట్ కమిటీల పెన్షనర్ల సంఘం ఆత్మీయ సమ్మేళనం సక్సెస్
- పలువురు విశ్రాంత మార్కెట్ ఉద్యోగులకు ఘన సన్మానం



**ఖమ్మం బ్యూరో, మార్చి 09, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లను, సిపిఎస్ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం లోని వ్యవసాయ మార్కెట్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యవసాయ మార్కెట్ కమిటీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం కొనసాగుతుందని వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. మార్కెట్ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కనపర్తి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లను వారికి రావాల్సిన బెనిఫిట్ ను సకాలంలో అందించేందుకు ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని ఏలూరి అన్నారు. రావలసిన డిఏలు, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గంతో పలు దఫాలుగా సంప్రదింపులు చేశామని ఏలూరి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా సమానంగా మార్కెట్ ఉద్యోగులకు పెన్షనర్లకు సైతం 010 పద్ధతిలో వేతనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం నుంచి అనుమతులు లభించేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతామని ఉద్యోగ, పెన్షనర్ల హర్షధ్వానాల నడుమ ఆయన ప్రకటించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల పెన్షనర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ లింగం మాట్లాడుతూ... టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు సారథ్యంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు మార్కెట్ కమిటీ పెన్షనర్లకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ ఉద్యోగుల పెన్షనర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు కీలక మంత్రులు ఉండటం అదే శాఖకు చెందిన మినిస్టర్ ఉండటం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కూడా ఇదే జిల్లాకు చెందినవారు కావడంతో మన సమస్యలు ఆయన సారథ్యంలో పరిష్కరించుకుందామని ఉద్యోగ పెన్షన్లకు సూచించారు.

ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు మాట్లాడుతూ... త్వరలో మార్కెట్ ప్రాంగణంలో చేపట్టబోయే అధునాతన మోడల్ మార్కెట్లో మార్కెట్ పెన్షనర్లకు ఒక గదిని కేటా ఇస్తామని, అందుకు మంత్రి తుమ్మల గారితో అనుమతి పొంది సహకరిస్తామని ఆయన తెలిపారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... సాధారణ ఉద్యోగులతో సమానంగా మార్కెట్ ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా సమానంగా వేతనాలు పొందేల కృషి చేస్తామని, పెన్షనర్లకు తాము కూడా అండగా ఉంటామని టీఎన్జీవో నేత గుంటుపల్లి తెలిపారు. మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు తాడేపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... పెన్షనర్ల ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. తమ యూనియన్ పెన్షనర్లకు అన్నివేళలా అండగా ఉంటుందని కిరణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు విశ్రాంత ఉద్యోగులను, సీనియర్ విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానం చేశారు. పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ మాట్లాడుతూ... పెన్షనర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల విషయంలో మార్కెట్ కమిటీ పెన్షనర్లకు, ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణ ఉద్యోగుల మాదిరిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం గౌరవ సలహాదారులు తాళ్లూరు విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు ఆమంచి కోటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా వెంకటేశ్వర్లు, కోశాధికారి దేశబోయిన తిరుపతయ్య, ఉపాధ్యక్షులు డి ఉప్పలయ్య, బి సుధాకర్ రావు, ఆర్ సి హెచ్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శి ఎం నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పి వెంకయ్య, జె ఉమామహేశ్వరరావు, ఎం ఉదయలక్ష్మి, సిహెచ్ నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ నాయకులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు పోలవరపు, మార్కెట్ కమిటీ వరంగల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎన్ సారయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎండి సజాద్ అలీ, పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



